# ప్రసంగం నోట్సు:

# “నీవు అక్కడ ఉంటివా?”

ఆత్మ సంబంధమైన ఒక పాత పాట ఈ క్రింది ప్రశ్నలను వేస్తుంది: “వారు నా ప్రభువును సిలువ వేసినప్పుడు నీవు అక్కడ ఉంటివా?” “వారాయనను సిలువకు మేకులతో కొట్టినప్పుడు నీవక్కడ ఉంటివా?”; “సూర్యుడు ప్రకాశమును నిరాకరించినప్పుడు నీవు అక్కడ ఉంటివా?” ఈ పాట అంతటిలో మరల వచ్చే పల్లవి ఏమంటే “కొన్నిసార్లు అది నాకు వణకు, వణకు, వణకును కలిగిస్తుంది.”[1]

ఆ పాట పట్ల మన తొలి జవాబు ఏమైయుండవచ్చునంటే – “అది ఎంత మతి లేని ప్రశ్న! నేను పుట్టడానికి 1900 సంవత్సరాలకు పూర్వమే క్రీస్తు మరణించెను, నేను అక్కడ ఎలా ఉండగలుగుతాను?” అనేది. ఎంతో కాలం క్రిందట క్రీస్తు మరణాన్ని తిలకించిన జనుల మధ్య నీవున్నట్టు భావించుమని పాట సవాలు చేస్తుంది. గొల్గొతా వద్ద నిలిచిన జనులతో యథార్థంగా మనలను మనం పోల్చుకుంటే, అది మనలను “వణకునట్లు, వణకునట్లు, వణకునట్లు చేస్తుంది.”

ఈ క్రింది పేర్కొనబడిన కొందరు సిలువయొద్ద ఉన్నారు. వీరిలో ఎవరితోనైనా నిన్ను నీవు పోల్చుకోగలవా? “వారు నా ప్రభువును సిలువ వేసినప్పుడు నీవు అక్కడ ఉంటివా?”

### పట్టించుకోని సైనికులు[2]

పేతురు వారిని (భక్తిలేని మనుష్యులు) “దుష్టులైన మనుష్యులు” అని పిలిచాడు (అపొ. 2:23). వారు బాధపట్ల, మరణము పట్ల కఠినులై తమ బాధ్యతను నిర్వర్తించారు. వారు క్రీస్తును సిలువపైనుండి లేపినప్పుడు ఏ రకమైన భావములను వెలబుచ్చలేదు. క్రీస్తు యొక్క సిలువను గాని త్యాగాన్ని గాని పట్టించుకొననివారు అనేకులున్నారు.

### సంబంధం లేని మూక

### (యూదా మతాధికారులచే నడిపింపబడినవారు)

ప్రభువును కొందరు అసూయతో హేళనచేశారు, మరికొందరైతే మూర్ఖత్వంతో పరిహసించారు. ఎలాగైతేనేం, వారు దేవుని కుమారుని అవమానపరచారు. ప్రభువును అభినందించడంలో నేటికిని కొందరు ద్వేషంచేత తప్పిపోతే, కొందరు సంగతి ఎరుగనందున అభినందించలేకపోతున్నారు.

**మారుమనస్సు పొందని దొంగలు**

(మారుమనస్సు పొందిన ఆ దొంగవలె) కొందరు సిలున మరణంచేత తమ జీవితంలో విపత్తు వచ్చినప్పటికి - తాకబడ్డారు (మారుమనస్సు పొందిన దొంగవలె) కష్టకాలంలో కొందరు ఆయనవైపు తిరుగుతారు అందుకు దేవునికి కృతజ్ఞతలు.

**మరొకరితో సాటిలేని సానుభూతిపరులు**

సిలువను తలపోయుచున్నప్పుడు తమ కళ్ళనీళ్ళు ఆపుకోలేని ప్రత్యేక జనము నేటికిని ఉన్నారు.

**పామర మూక**

"ఏలీ" అని ప్రభువు పలికినప్పుడు "ఏలీయా" అని ఆయన అన్నట్టు భావించి, ఏలీయా దిగివస్తాడేమో చూడ కూర్చుండిరి. తాత్విక విషయంలో తబ్బిబ్బయ్యేవారు, వాటి ఆచరణ విషయంలో కూడా తబ్బిబ్బులవుతూ ఉంటారు.

**ఒప్పింపబడిన ప్రేక్షకులు**

క్రీస్తు మరణము దానివెంట కలిగిన భూకంపము వగైరాలచే శతాధిపతియు, సైనికులును తాకబడ్డారు. ఆ జనసమూహములోని ప్రజలు తమ రొమ్మును కొట్టుకొన్నారు. సిలువ వైపు చూచి నీవు చలనం లేకుండా ఉండగలవా?

యేసు గొల్గొతాకు వచ్చినప్పుడు
వారాయనను చెట్టుకు వ్రేలాడదీసిరి.
అక్కడ కల్వరిలో వారాయన కాళ్లలో చేతులలో మేకులు కొట్టిరి.
ముండ్లమకుటమును ఆయన తలపై పెట్టిరి.
ఆయన గాయాలు లోతుగా ఎర్రబారి యున్నాయి
వారు క్రూరులుగానూ, ఆ రోజులు క్రూరముగానూ ఉండినవి,
మనిషి శరీరమునకు వెలలేకుండినది.

యేసు మా నగరానికి వచ్చినప్పుడు
వారాయనను కేవలం దాటిపోయారు,
వారాయనకు వెంట్రుకంత హాని చేయలేదు,
కాని వారు ఆయనకు మరణమిచ్చారు.
ఎందుకంటే మనుష్యులు ఎక్కువ సున్నితంగా ఎదిగిపోయారు.
మరియు వారాయనకు బాధ కలిగించలేదు.
వారు కేవలం ఆ దారిని నడిచిపోయారు
మరియు వర్షములో ఆయనను ఉండనిచ్చారు.

అయినా యేసు, "వీరేమి చేయుచున్నారో వీరెరుగరు
గనుక వీరిని క్షమించుమని" కేకవేశారు,

మరియు యింకా శీతల వర్షం కురిసింది
అది ఆయనను ముద్ద ముద్దగా తడిపింది
జనులు వీధులను విడిచి యిండ్లకు వెళ్లారు
చూచుటకు ఎవరే లేకుండ,
యేసు గోడకు జారబడ్డారు
కల్వరి కొరకు విలపించారు.

G. A. Studdert-Kennedy[3]

---

సూచనలు

[1]Barton's *Old Plantation Hymns,* 1899; quoted in *Praise for the Lord,* ed. John P. Wiegand (Nashville: Praise Press, 1997). [2]అందమైన రంగుల వస్త్రమును ధరించిన రోమా సైనికుల, ఆకర్షనీయమైన దుస్తులు ధరించిన యూదుల చిత్రాన్ని వివరించు. [3]Quoted in Mack Lyon, Program Transcripts from *In Search of the Lord's Way* (October 1999), 18-19.